కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం,

ముక్తగంగోత్రి, మైసూరు

ICSSR Sponsored Two Day National Seminar on

# “The Role of Telugu and Kannada Poets in the Freedom Movement of India”

## “భారత స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు మరియు కన్నడ కవుల పాత్ర”

**TWO DAYS NATIONAL SEMINAR**

**రెండు రోజుల జాతీయ సదస్సు**

**19th & 20th May, 2023**



నిర్వహణ

తెలుగు అధ్యయనం మరియు పరిశోధనా విభాగం

కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం, మైసూరు

Email:ramanathamnaidum@gmail.com, Ph.: 8762357996

## ABOUT MYSORE

రాచనగరిగా ఖ్యాతి గడించిన మైసూరు మహానగరం కళలకు, సాహిత్య సాంస్కృతిక వాస్తు శిల్ప కళారంగాలలో తనదైన గుర్తింపు పొందింది. అందువల్ల మైసూరు మహానగరం సాంస్కృతిక నగరంగా ప్రసిద్ధిగాంచింది. ఆహ్లాదకరమైన వాతావరణంతో యాత్రికులను ఆకట్టుకొంటోంది. అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన చాముండి అమ్మవారు నెలకొన్న మహానగరం దసరా ఉత్సవాలకు పెట్టింది పేరు. సాంస్కృతికంగా, విద్యాపరంగా, రాజకీయ పరంగా విశేషమైన గుర్తింపు పొందింది. యోగా, ధ్యానం, ఆధ్యాత్మిక రంగాలకు మైసూరు పుట్టినిల్లు. శతాబ్దాల క్రితమే చరిత్రపుటల్లో తనదైన ప్రాధాన్యాన్ని కలిగి వుంది.

## ABOUT THE UNIVERSITY

మైసూరు మహానగరంలో వెలసిన కర్నాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం ‘‘ఉన్నత విద్య అందరికీ అందుబాటులో’’ అనే నినాదంతో “ఇంటింటికి ఉన్నత విద్య” అనే ధ్యేయంతో పనిచేస్తోంది. కన్నడ నాట దూర విద్య అందిస్తున్న ఒకే ఒక విశ్వవిద్యాలయం కర్నాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం.ఈ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించిన విద్యార్థులు విద్యారంగం, రాజకీయ రంగం, ఉద్యోగ, పరిశోధనా మరియు వ్యాపార రంగాలలో స్థిరపడ్డారు.

## ABOUT THE TELUGU DEPARTMENT

ఈ విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యయన మరియు పరిశోధన విభాగం గత అర్ధ శతాబ్ది కాలం నుండి విశిష్ట సేవలు అందిస్తోంది. ఈ విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగం నందు చదువుకోవడానికి చాలా మంది విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. తెలుగు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత కర్నాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు విభాగానికి దక్కింది. బి.ఏ., బి.కాం., బి.ఎస్సీ, విభాగాలే కాకుండా పి.జి మరియు పిహెచ్.డి కోర్సులతో తెలుగు విభాగం నడుస్తోంది. కర్నాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం స్థాపించబడిన సంవత్సరంలోనే తెలుగు విభాగం ప్రారంభమై ఆచార్య ఎం. రామనాథం నాయుడుగారి నేతృత్వంలో కొనసాగింపబడుతోంది. వీరితో పాటు సహాయాచార్యులుగా డా. బి.చక్రవర్తి, డా.బి.నాగశేషు విధులు నిర్వహిస్తున్నారు.

## సదస్సు నేపథ్యం

భారతదేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటం త్యాగాలకు ప్రతీక. స్వాతంత్ర్యోద్యమానికి “తెలుగు సాహిత్యం ముఖ్యమైన పాత్ర వహించింది. కవులు రచించిన దేశభక్తి పద్యాలు, గేయాలు, పాటలు స్వాతంత్ర్య సమరయోధులతో పాటు ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

భారత స్వాతంత్ర్య పోరాటంలో దేశభక్తి కవిత్వం ప్రజల మనస్సుల్లో శాశ్వతమైన ముద్ర వేసింది. ఆ పోరాటాల్లో తెలుగు, కన్నడ కవులు ఎంతో కృషి చేశారు. వీరితో పాటు సామాన్య ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించుకుని 75 వసంతాలు నిండాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం “ఆజాదీకా అమృత్ మహోత్సవ్“ పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.

భారత స్వాతంత్ర్య పోరాటంలో తెలుగు, కన్నడ కవుల సాహిత్య కృషిని స్మరించుకుని వాళ్ళ పోరాటాల స్ఫూర్తిని నేటి తరానికి అందించాలనే సదుద్దేశంతో **ICSSR** సహకారంతో “స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు మరియు కన్నడ కవుల పాత్ర” అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నాం. తెలుగు, కన్నడ ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో తెలుగు, కన్నడ కవులు పోషించిన పాత్రను నేటి తరానికి తెలియజేసి వారిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని కలిగిలించడమే ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం.

## పత్రసమర్పణ అంశాలు

1. స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు కవుల పాత్ర
2. స్వాతంత్ర్యోద్యమంలో కన్నడ కవుల పాత్ర
3. తెలుగు, కన్నడ కవులసాహిత్య పరిధి, ప్రాముఖ్యత
4. స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు, కన్నడ కవుల తులనాత్మక విశ్లేషణ
5. తెలుగు, కన్నడ కవుల విశిష్ట స్థానం మరియు స్వాతంత్ర్యోద్యమంలో వారి సహకారం
6. స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు, కన్నడ కవులపై మహాత్మా గాంధీ ప్రభావం
7. స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు మరియు కన్నడ కవులపై శైలీకృత లక్షణాలు

8. స్వాతంత్ర్యోద్యమ తెలుగు, కన్నడ కవుల సాహిత్యం – వర్తమాన రచయితలపై చూపిన ప్రభావం

1. The role of Telugu poets in the Freedom Movement
2. The role of Kannada poets in the Freedom Movement
3. The scope and importance of Telugu and Kannada poets in the development of Telugu and Kannada literature
4. A comparative analysis of Telugu and Kannada poets in the Freedom Movement
5. Distinctive place of Telugu and Kannada poets and their contribution in the overall Freedom Movement
6. The influence of Mahatma Gandhi on Telugu and Kannada Poets
7. The stylistic features and diction on Telugu and Kannada Poets
8.The influence of Telugu and Kannada poets of the Freedom Movement on the succeeding generations

ఈ అంశాలు ప్రధానంగా చర్చించే దిశగా తమ పరిశోధనా పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రామాణికమైన పరిశోధనా పత్రాలను (UGC CARE JOURNAL) ISSN నంబరుతో పుస్తక రూపంలో తీసుకురావడం జరుగుతుంది. ధ్రువపత్రంతో పాటు పుస్తకం కూడా అందజేస్తాము.

నమోదు రుసుము

- ఆచార్యులు, అధ్యాపకులు. రూ. 1,000/-
- పరిశోధక విద్యార్థులు. రూ. 500/-

పత్రాలు పంపుటకు చివరి తేది 15.04.2023

పత్రాలను పేజ్ మేకర్ అను 7.0 లో టైపు చేసి ఓపెన్ ఫైల్ మరియు పిడిఎఫ్ icssrnationalseminarksou@gmail.com మెయిల్ కు పంపగలరు.

రుసుము గూగుల్ పే / ఫోన్ పే 9666454688 నంబరుకు పంపగలరు.

రుసుము పంపినవారు స్క్రీన్‌షాట్ తీసి పై నంబరుకు పంపగలరు.

Chief Patron: ఆచార్య శరణప్ప వి హాలసె Hon'ble Vice Chancellor, KSOU

Patron: ఆచార్య కె.ఎల్.ఎన్. మూర్తి,

సదస్సు సమన్వయ కర్త

ఆచార్య ఎం. రామనాథం నాయుడు

సదస్సు సహ సమన్వయ కర్త

డా. బి. చక్రవర్తి

సభ్యులు

డా. బి. నాగశేషు, శ్రీగాదిరాజు రంగరాజు, శ్రీ కె. శ్రీనివాస్, శ్రీమతి వేలేటి శైలజ, శ్రీమతి ఉషారాణి, శ్రీ కె.రంగనాయకులు, శ్రీ అశోక్, శ్రీ రాజేంద్రుడు, శ్రీ గంగరాజు, శ్రీమతి శైలజ, శ్రీ పి. దాసు

సలహా మండలి

ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు

ఆచార్య కె. ఆశాజ్యోతి, బెంగళూరు విశ్వవిద్యాలయం, బెంగళూరు.

ఆచార్య జి. బాలసుబ్రహ్మణ్యం, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం

ఆచార్య టి. రామప్రసాద్ రెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప

ఆచార్య విస్తాలి శంకరరావు, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై.

ఆచార్య ఆర్. రమాదేవి, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

ఆచార్య దార్ల వేంకటేశ్వర రావు, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి

ఆచార్య సూర్య ధనుంజయ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు

ఆచార్య ఎం. ఎం. వినోదిని, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప

ఆచార్య జె. అప్పారావు, ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం

ఆచార్య జి. పార్వతి, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప

ఆచార్య ఎస్. చిన్నరెడ్డెయ్య, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

డా.ఎస్.ఆర్. సదాశివ రెడ్డి, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం